తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
20 జనవరి 2026
పేజీలు : 8



# మున్సిపాలిటీ సమరానికి 'యువత' సై అనాలి... మార్పు కోరుతున్న ప్రజలు!




○బి-ఫారాల రాజకీయాల్లో నలిగిపోతున్న యువత.. ○పట్టణాన్ని 'స్మార్ట్'గా మార్చే సత్తా యువతకే ఉంది.. ○యువకుడిని లేదా యువతిని నిలబెట్టే దమ్మున్న పార్టీకే తమ ఓటు.. ○ సేవా దృక్పథం ఉన్న యువత రాజకీయాల్లో ఎదిగే అవకాశం లేకుండా పోతోందని స్థానికులు ○గెలిచిన అభ్యర్థులు సమస్యలను గాలి కొదిలేస్తే.. ప్రశ్నించే యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం..? ○ ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకం

**చండూరు జనవరి 19 ( జనంసాక్షి)** చండూరు సమరానికి 'యువత' సై అనాలి.ప్రజలు మార్పు కోరుతున్నారు. మున్సిపాలిటీ ఎన్నికల నగారా మోగన తరువాత చండూరులో రాజకీయ వేడి రాజుకుంది. అయితే ఈసారి ఎన్నికల చర్చ కేవలం గెలుపోటముల గురించి కాదు.. "నాయకత్వ మార్పు" గురించి! దశాబ్దాలుగా పాతుకుపోయిన పాత తరం రాజకీయాలకు భిన్నంగా, అన్ని పార్టీల నుండి చదువుకున్న, చురుకైన యువత పోటీలోకి రావాలని చండూరు ప్రజలు బలంగా కోరుకుంటున్నారు.గత కొన్నేళ్లుగా పట్టణంలో అభివృద్ధి జరుగుతున్నా... ఇంకా ఎక్కడో అసంతృప్తి మిగిలే ఉంది. డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, మంచినీటి ఇబ్బందులు ఇంకా పలకరిస్తూనే ఉన్నాయి. "పాత తరం నాయకులు సమస్యలను చూసే కోణం వేరు, కానీ నేటి యువత పరిష్కరించే వేగం వేరు," అని స్థానిక ఓటర్లు అభిప్రాయపడుతున్నారు. టెక్నాలజీని, ఆధునిక పద్ధతులను ఉపయోగించి పట్టణాన్ని 'స్మార్ట్'గా మార్చే సత్తా యువతకే ఉంది. యువ నాయకులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. సోషల్ మీడియా ద్వారా కూడా సమస్యలను త్వరగా తెలుసుకుని స్పందించగలరు. రాజకీయాలను వ్యాపారంగా కాకుండా, సేవగా భావించే విద్యావంతులైన యువత వస్తే మున్సిపాలిటీ

మిగతా 2లో



## సమ్మక్క- సారలమ్మ తల్లులను దర్శించుకొన్న ఎమ్మెల్యే బాలు నాయక్

ములుగు జిల్లా మేడారంలో గిరిజన వనదేవతలు సమ్మక్క- సారలమ్మ తల్లులను రాష్ట్ర దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు మరియు సహచర ఎమ్మెల్యేలతో కలిసి సోమవారం అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజక వర్గ ప్రాంత ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. జనంసాక్షి , దేవరకొండ

## మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

ఎస్ రమణారెడ్డి రెవెన్యూ డివిజన్ ఆఫీసర్




**దేవరకొండ, జనవరి 19 (జనంసాక్షి):** అతి త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో అధికారులు సమన్వయంతో పని చేస్తూ పకడ్బందీగా నిర్వ హించాలని డిప్యూటీ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ ఎస్ రమణారెడ్డి తెలిపారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని మున్సిపల్ ఎలక్షన్ నామినేషన్ కేంద్రాలను పరిశీలించారు. ఎన్నికలకు అటంకాలు కలిగించవద్దని, ప్రశాంత వాతావరణంలో పోలింగ్, కౌంటింగ్ జరిగేలా అంతా సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ, మునిసిపల్ కమిషనర్ వై. సుదర్శన్, తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ రాజు, రెవిన్యూ ఆర్ఐ కరుణాకర్ రెడ్డి, మునిసిపల్ మేనేజర్ అర్చన, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జనంసాక్షి క్యాలెండర్ ఆవిష్కరణ

○ ఎమ్మెల్యే పాయం



**బూర్గంపహాడ్ జనవరి 19 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్వరాష్ట్ర సమరయోధ దిన పత్రిక **'జనంసాక్షి'** 2026 సంవత్సర క్యాలెండర్ ను సోమవారం పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జనంసాక్షి దినపత్రిక నిత్యం వాస్తవ కథనాలతో ప్రజాదరణ పొందిందని, ప్రజా సంక్షేమం కొరకు సమస్యలు వెలికితీయడంలో జనంసాక్షి దిన పత్రిక ముందంజలో ఉంటుందన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు పత్రికలు వారధిగా పనిచేస్తాయని తెలిపారు. ప్రజల సమస్యలను వెలికి తీయడంతో పాటు రాజకీయ పార్టీల సర్వేలలో నిష్పక్షపాతంగా ఫలితాలను ముందుగానే బయట పెట్టేది జనంసాక్షి పత్రిక అని, జనంసాక్షి ఫలితాల అంచనాలు ఎప్పుడు తప్పు కాలేదని, ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో నిర్వహించిన సర్వేలో జనంసాక్షి సర్వే ఫలితాలు మరోసారి రుజువు చేశాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మాజీ ఎంపీపీ కైప్రోశరెడ్డి, ఉప సర్పంచ్ గుండె వెంకన్న, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్, భజన ప్రసాద్, ఎడమకంటి సుధాకర్ రెడ్డి, వారాల వేణు, చిప్ప రాజు, చనగ కిషోర్ తోపాటు జనంసాక్షి విలేఖరి శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి పెద్ద పీట వేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

○ వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు పంపిణీ ○ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






**బూర్గంపహాడ్ జనవరి 19 (జనంసాక్షి) :** రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపేట వేసిందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్నదాతలకు అండగా నిలుస్తుందని, వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన బూర్గంపహాడ్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 39 మంది అన్నదాతలకు 7 రోటోవేటర్లు, ఒక పవర్ టిల్లర్, 22 పవర్ స్ప్రేయర్లు, రెండు గడ్డిచుట్టే యంత్రాలు, ఆరు కల్టివేటర్లు తదితర వ్యవసాయ పనిముట్లు, యంత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సుమారు రూ.28 లక్షల విలువైన వ్యవసాయ పరికరాలు, యంత్రాలు అర్హులైన లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ వ్యవసాయ సాగు ఖర్చు తగ్గించి, దిగుబడిని పెంచే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సబ్సిడీతో అందించే వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆధునిక సాగులో ముందడుగు వేసేలా రైతులు యంత్రాలు, పనిముట్లు ఉపయోగించి కూలీల కొరతను అధిగమించి సాగులో లాభాలు సాధించాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని, అర్హులందరికీ సబ్సిడీ పథకాలు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏడీఏ తాతారావు, ఎంపీడీవో జమలారెడ్డి, ఏవో శంకర్, ఏఈవో పవన్, బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ కైపు రోశిరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, కాంగ్రెస్ నాయకులు భజన ప్రసాద్, పటాన్ ఖాన్, ఇంగువ రమేష్, వారాల వేణు, కైపు లక్ష్మినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ సమరానికి 'యువత' ముందుకు రావాలి

రూపురేఖలు మారుతాయి. అధికార, ప్రతిపక్ష పార్టీలు ఏవైనా సరే.. టికెట్ల కేటాయింపులో కేవలం డబ్బు, సీనియారిటీని మాత్రమే కొలమానంగా తీసుకోవద్దని ప్రజలు కోరుతున్నారు. వార్డుకు ఒక యువకుడిని లేదా యువతిని నిలబెట్టే దమ్మున్న పార్టీకే తమ ఓటు అని చండూరు వాసులు స్పష్టం చేస్తున్నారు. రాజకీయాలంటే బురద అని దూరంగా ఉండకండి. ఆ బురదను కడిగేందుకే మీరు రావాలి," అని పట్టణంలోని మేధావులు యువతకు పిలుపునిస్తున్నారు. చండూరు భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. ప్రశ్నించే గొంతుకగా కాదు, పరిష్కరించే శక్తిగా మీరు మారాలి. చండూరు మున్సిపాలిటీ ఎన్నికలు ఈసారి కేవలం రాజకీయ పోరుగా కాకుండా, తలపండిన అనుభవానికి.. తలొగ్గని యువ కిశోరానికి మధ్య జరిగే పోటీగా మారబోతోంది. మరి అన్ని పార్టీలు ప్రజల నాడిని పసిగట్టి యువతకు జై కొడతాయా..? లేదా పాత కాపులకే పట్టం కడతాయా..? అనేది వేచి చూడాలి. ఒక్కటి మాత్రం నిజం.. "చండూరు మార్పు కోరుకుంటోంది.. ఆ మార్పు యువతతోనే సాధ్యం!" బి-ఫారాల రాజకీయాల్లో నలిగిపోతున్న యువత.. చండూరు మున్సిపాలిటీలో కొత్త రక్తాన్ని ఆశీర్వదించండి!

గెలిచిన అభ్యర్థులు పనిచేయకపోతే ప్రశ్నించే గొంతుకల భవిష్యత్తు ప్రశ్నార్థకం

ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేల బి-ఫారాల చుట్టూ తిరుగుతున్న రాజకీయం యువతకు ఎక్కువ .

చండూరు మున్సిపాలిటీ ఎన్నికల వేళ స్థానిక రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ప్రధాన పార్టీల టికెట్ల కేటాయింపులో ముఖ్యంగా 'బి-ఫారం' వ్యవహారం స్థానిక యువత పాలిట శాపంగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు తమ అనుచరులకే బి-ఫారాలు కట్టబెడుతుండటంతో, సేవా దృక్పథం ఉన్న యువత రాజకీయాల్లో ఎదిగే అవకాశం లేకుండా పోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాస్వామ్యంలో యువత పాత్ర కీలకం అని నాయకులు వేదికల మీద చెబుతున్నా, ఆచరణలో మాత్రం వారికి మొండిచేయి చూపుతున్నారనే వాదన బలంగా ఉంది. కేవలం బి-ఫారం ఉందన్న కారణంతో అభ్యర్థులను ప్రజలపై రుద్దడం సరికాదని విశ్లేషకులు అంటున్నారు. దీనివల్ల సమర్థులైన యువ నాయకులు నలిగిపోతున్నారని, వారికి పోటీ చేసే అవకాశం కూడా దక్కడం లేదని యువత ఆక్రోశం వెల్లగక్కుతోంది.

ముఖ్యంగా, బి-ఫారం ద్వారా గెలిచిన అభ్యర్థులు భవిష్యత్తులో ప్రజా సమస్యలను గాలికొదిలేస్తే పరిస్థితి ఏంటనే ప్రశ్న ఉత్పన్నమవుతోంది. ఆ సమయంలో అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించిన లేదా తిరగబడ్డ యువతను రాజకీయంగా అణిచివేసే ప్రమాదం ఉందని, తద్వారా వారి భవిష్యత్తు ఆగమయ్యే (నాశనమయ్యే) అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గెలిచిన నాయకుడు పనిచేయకపోతే, ప్రశ్నించే గొంతుకలను టార్గెట్ చేయడం వల్ల ఊరి అభివృద్ధి కుంటుపడుతుందని వారు అభిప్రాయపడుతున్నారు. చండూరు మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే పాతతరం రాజకీయాలకు స్వస్తి పలికి, విద్యావంతులైన, చురుకైన యువతకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. కేవలం పార్టీ జెండాలు, బి-ఫారాలను చూసి కాకుండా.. అభ్యర్థి వ్యక్తిత్వం, సేవాగుణాన్ని చూసి టికెట్లు ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలను డిమాండ్ చేస్తున్నారు. యువతకు అవకాశం ఇస్తేనే చండూరు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో దూసుకుపోతుందని స్థానికులు ముక్తకంఠంతో నినదిస్తున్నారు.



## పశు అక్రమ రవాణా అడ్డుకున్న యస్ ఐ

**అన్నపురెడ్డిపల్లి జనవరి 19 (జనంసాక్షి)**



అక్రమంగా పశువులును కబేళాలుకు తరలిస్తున్న వాహనాన్ని చాకచక్యంగా పట్టుకున్న అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ విజయసింహా రెడ్డి. సబ్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రం సమీపంలో గల వెంకటాపురం రోడ్ దగ్గర అక్రమంగా అశోక్ లై ల్యాండ్ ట్రాక్ వాహనంలో అన్నపురెడ్డిపల్లి పరిసర ప్రాంతాల నుండి 6 లేగా దూడలను తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటినీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల తిరువూరు సంతకు తరలించి అక్కడ నుండి హైద్రాబాద్ కబేళాలకు రలిస్తున్నారు అని తెలియజేశారు. అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలియజేశారు. ఎవరైనా అక్రమంగా పశువులును తరలించినట్లు అయితే వారిపై చట్ట రీత్యా తీసుకుంటాము అని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## సర్పంచులకు మొదటి విడత శిక్షణ

**అన్నపురెడ్డిపల్లి జనవరి 19 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ నెల 19 నుంచి 23 వరకు సర్పంచులకు మొదటి విడత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొత్తగూడెం పట్టణంలోని డా. మన్మోహన్ సింగ్ యూనివర్సిటీ ఆఫ్ ఎర్త్ సైన్స్‌లో ఈ శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది. ఈ శిక్షణ కార్యక్రమానికి అన్నపురెడ్డిపల్లి మండలంలో గల పది గ్రామ పంచాయతీల సర్పంచులు హాజరయ్యారు. నూతనంగా ఏర్పడిన సర్పంచులకు గ్రామ పాలన విధివిధానాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు, ప్రభుత్వ పథకాల నిర్వహణపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ లక్ష్యమని అధికారులు తెలిపారు. గ్రామాల్లో పారదర్శక పాలన, ప్రజా సమస్యల పరిష్కారం, నిధుల సమర్థ వినియోగం, రికార్డుల నిర్వహణ వంటి అంశాలపై శిక్షణ సెషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా సర్పంచులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించేందుకు దోహదపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, బట్టలు, నిత్యవసర వస్తువులు పంపిణీ

### కుంజా రామకృష్ణ





**అన్నపురెడ్డిపల్లి జనవరి 19 (జనంసాక్షి):** అన్నపురెడ్డిపల్లి మండలం పెద్దిరెడ్డిగూడెం గ్రామపంచాయతీ రాజబలి నగర్ (గుత్తి కోయ) గ్రామంలో జాయ్ స్మైల్స్ ఫౌండేషన్ చైర్మన్ కుంజా రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం బట్టలు, దుప్పట్లు, నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కుంజా రామక్రిష్ణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు బట్టలు, దుప్పట్లు, నిత్యవసర వస్తువులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. పరిసర ప్రాంతంలో తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువతకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ముమ్ముందు తమ ఫౌండేషన్ తరపున మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తాం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంజా కృష్ణవేణి, ఆర్ఆర్ రాజు, నతనేలు, లాజరస్, రాజేంద్రప్రసాద్, లక్ష్మి, దేవరాజ్, కారం వెంకట్, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి చేనేత టై అండ్ డై నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా కర్నాటి బాలరాజు

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19 (జనంసాక్షి):**



పోచంపల్లి చేనేత టై అండ్ డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కర్నాటి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఈపూరి ముత్యాలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు అభినందిస్తూ, పోచంపల్లి చేనేతకు మరింత ప్రాచుర్యం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## వెంకట్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**నూతనకల్ జనవరి 19( జనంసాక్షి)**

అఖిలభారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకులు బాణాల వెంకటరెడ్డి మృతి పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడి సోమన్న, కార్యదర్శి కోమటిరెడ్డి అనంతరెడ్డి లు అన్నారు. సోమవారం మండల కేంద్రానికి చెందిన బాణాల వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందడంతో వెంకట్ రెడ్డి మృతదేహంపై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బండపల్లి వెంకటేశ్వర్లు, మట్టపల్లి అంజయ్య, ఎస్ కె మదార్, కనుమంతరెడ్డి భాస్కర్ రెడ్డి, దొంతమల్ల రాములు తదితరులు ఉన్నారు.



## విజయవంతమైన సి పి ఐ శతవసంతాల ముగింపు సభ ధన్యవాదాలు తెలిపిన పేరాల

**బూర్గంపహాడ్ జనవరి 19 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శత వసంతాల ముగింపు సభ విజయవంతమైందని జిల్లా సమితి నాయకులు తేరాల శ్రీనివాసరావు అన్నారు. భారత దేశం లో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఖమ్మం లో 2026 జనవరి 18వ తారీఖున ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ కాలేజీ గ్రౌండ్లో నిర్వహించిన బహిరంగ సభలో పదిహేను వేల మంది జన సేవాదళ్ కార్యకర్తలు, వెయ్యి మంది, రైతులు, కార్మికులు, లాయర్ లు, కులవృత్తుల వారు, ప్రజానాట్యమండలి-జానపద తదితర కళాకారులు, లక్షల మంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు హాజరై సభను విజయవంతం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభకు తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, 40 దేశాల నుంచి కమ్యూనిస్ట్ పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు. సభకు హాజరైన సి పి ఐ పార్టీ అనుబంధ ప్రజా సంఘాల కేంద్ర, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు అభిమానులకు పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా పేరాల విప్లవ ధన్యవాదాలు తెలియజేశారు.

# స్వేచ్ఛా సమానత్వంకోసం పోరాటం

## గ్రామాల్లో ఐద్వా జెండా పండుగ



**కారేపల్లి, జనవరి19(జనంసాక్షి) :** మహిళలకు స్వేచ్ఛా సమానత్వం కోసం ఐద్వా పోరాటాలు చేస్తుందని ఐద్వా వైరా డివిజన్ అధ్యక్షురాలు కొండబోయిన ఉమావతి అన్నారు. సోమవారం కారేపల్లి మండలం మాణిక్యారం, గాంధీనగర్‌లో ఐద్వా జాతీయ మహాసభలు పురస్కరించుకోని జెండాను ఎగరవేశారు. ఈసందర్బంగా ఉమావతి మాట్లాడుతూ ఈనెల25 నుండి 28 తేదివరకు హైదారాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభలు దేశంలో మహిళ ఉద్యమాలకు దిశానిర్దేశం చేయనున్నాయన్నారు. మహిళలు అన్నింటిలో ముందున్నా ఇంతా ఆర్థిక, రాజకీయ సాంఘీక సమానత్వంలో రాలేదన్నారు. ఆశాస్త్రీయ భావాలతో మహిళలను వంటింటికే పరిమితం చేసే పాలకుల విధానాలపై చైతన్యం కావాలన్నారు. మహిళలపై పెరుగుతున్న హింస, అత్యాచారాలపై సంఘటీతంగా పోరాడుదామన్నారు. ఈనెల 25న హైదరాబాద్‌లో జరుగు ఐద్వా బహిరంగ సభకు తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐద్వా వైరా డివిజన్ కమిటీ సభ్యులు సురబాక ధనమ్మ, కేసగాని నీలిమ, మేకల స్వరూప రాణి, బానోతు సరోజ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ సర్పంచ్‌ను సన్మానించిన అధికారులు



**కారేపల్లి, జనవరి 19 (జనంసాక్షి) :** భాగ్యనగర్ తండా గ్రామపంచాయితీ సర్పంచ్ బానోత్ హీరాలాల్ ను మండల విద్యాధికారి దుగ్గిరాల జయరాజ్ సన్మానించారు. సోమవారం మండల వనరుల కేంద్రానికి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన సర్పంచ్‌ను హిరాలాల్‌ను స్వాగతం పలికిన అధికారులు శాలవతో సన్మానించారు. ఈసందర్బంగా భాగ్యనగర్‌తండా గ్రామపంచాయతీలోని పాఠశాలలో సమస్యలను ఎంఈవో వివరించారు. పాఠశాలలో సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకవెళ్ళి పరిష్కరించాలని సర్పంచ్ కోరారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు వాంకుడోత్ గాంధీ, రాంబాబు, ఉపాధ్యాయులు బానోత్ శ్యామ్, లావుజ్యా లక్ష్మణ్ తదితరులు పాల్గన్నారు.

## హాలియా పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్



**హాలియా, జనవరి 19 జనంసాక్షి:** నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ హాలియా పట్టణంలో పలు కుటుంబాలను పరామర్శించారు. అనుముల 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి పెద్ద నారాయణ, కాకునూరి చిన నారాయణ వెంకటేశ్వర్లు తల్లి కాకునూరి బాలమ్మ ఇటీవల మరణించడంతో వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అలాగే హాలియా 1వ వార్డు నివాసి అనుపోజు గణేష్ మాతృమూర్తి సూర్యకుమారి మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. హాలియా 8వ వార్డు నివాసి పొదిల్ల శ్రీను (తాళాలు) మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు. హాలియా 6వ వార్డు పొట్టేపాక కళ్యాణ్ ప్రమాదవశాత్తు కాలికి గాయం కావడంతో వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అలాగేహాలియా 6వ వార్డు పెరుమాళ్ల చంద్రమ్మ అనారోగ్యం కారణంగా మరణించడంతో పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, మాజీ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు నల్గొండ సుదాకర్, సురబి రాంబాబు, పొదిల్ల శ్రీను, ఊర్లగొండ వెంకటయ్య, దుర్గారావు, కాశయ్య, రావుల లింగయ్య, జింకల ప్రసాద్, బొడ్డు మురళి, బొమ్మిశెట్టి ఆంజనేయులు, కొమ్మనా బోయినా శేఖర్, అన్నేపాక శ్రీను, పిల్లి వెంకట్, గుడిపెల్లి సిద్దు, తక్కేలపల్లి శ్రీను, పెరుమాళ్ల రాంబాబు, రావులపాటి ఎల్లయ్య, బుర్రి మొగిలయ్య, తక్కేలపల్లి శ్రీను, టి న్యూస్ రాజు, రెడ్డి పల్లి జానకి రాములు, జాటావత్ చంద్రుడు నాయక్, గడ్డం సోము, కూరాకుల రవి, గడ్డం కళ్యాణి, గడ్డం రమణ, బొడ్డుపల్లి మల్లేశ్వరి, మారుపాకుల మల్లికార్జున్, మధుసుదనా చారి, నాగయ్య, సత్యం, భాస్కర్, వంశీ, శ్రవణ తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూరులో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భగత్ కుమార్



**హాలియా, జనవరి 19 జనంసాక్షి:** నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ పలు కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ కార్యకర్త నర్సింగ్ రామలింగం గౌడ్ తండ్రి నర్సింగ్ నరసింహ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో అతని నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తరువాత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే నర్సింగ్ నరసింహ గౌడ్ తల్లి ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడటంతో ఆమెను కూడా వారి నివాసంలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలు తెలుసుకున్నారు. అదే గ్రామానికి చెందిన బొల్లెంపల్లి బాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో అతని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటి సత్యపాల్, బొల్లం సైదులు, సర్పంచ్ కురుమేటి వసుమతి నర్సింహా, మాజీ ఎంపీటీసీ బత్తిని నరేందర్, పాక్స్ డైరెక్టర్ కేశబోయిన జానయ్య గౌడ్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మెరుగు రామలింగయ్య, మేరెడ్డి సత్యనారాయణ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోట్ల వెంకన్న, నర్సింగ్ లచ్చయ్య, నర్సింగ్ రవి, నర్సింగ్ నాగరాజు, బాషపాక విజయ్, ఉప్పరి ఓంకారం, ఎలిజాలా యాదయ్య తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్లు కు చీరేలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు



**పెన్ పహాడ్, జనవరి 19 (జనంసాక్షి) :** మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో సోమవారం గ్రామ సర్పంచ్ ముత్తినేని శ్రీనివాస్ అధ్యక్షతన జన ఆరోగ్య సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి తో పాటు హెల్త్ సబ్ సెంటర్ల అభివృద్ధి కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన యూనిఫామ్ లను ఆశా వర్కర్లకు అందించారు. ఈ కార్యక్రమం లో పంచాయతి కార్యదర్శి శ్రావణ్ కుమార్, ఉపసర్పంచ్ బొమ్మ కంటి కవిత, వార్డు సభ్యులు నెమ్మాని సందీప్, బంటు సైదులు, దొంతగాని రేణుక, మామిడి పద్మ, అయితబోయిన సతీష్, వీరబోయిన ఉపేంద్ర రవి, మీసాల శివరామకృష్ణ, బొల్లెద్దు లావణ్య, ఏఎన్ఎంలు సుభద్ర, లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ పి మధు, ఆశా వర్కర్లు కవిత, సుజాత, రజిత, పార్వతమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ

### సర్పంచ్ రామావత్ సరస్వతి రవి నాయక్

**కొండమల్లేపల్లి, జనవరి 19 (జనంసాక్షి):** కోల్ ముంతల్ పహాడ్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకునేందుకు పార్టీలకు అతీతంగా అందరూ సంపూర్ణ సహకారం అందించాలని సర్పంచ్ రమావత్ సరస్వతి రవి నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ సమావేశాన్ని నిర్వహించారు. గ్రామసభ సమావేశంలో గ్రామభివృద్ధికి సంబందించిన పలు సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారం కోసమే గ్రామ సభ నిర్వహిస్తారని గ్రామంలో పారిశుద్ధ్యం మంచినీరు డ్రైనేజీ వీధిలైట్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మొక్కల పెంపకంపై ప్రముఖంగా గ్రామసభలో చర్చించారు. గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల కొరకు అవసరమైన సూచనలు సలహాలపై చర్చించారు. ఎండాకాలం సమీపిస్తున్న దృష్ట్యా కరెంటు, మంచినీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ముందస్తు ప్రణాళికలపై అందరి సమక్షంలో చర్చించారు. గ్రామంలో పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ నరేందర్ రెడ్డి, 8 మంది వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

### కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** గణతంత్ర దినోత్సవ వేడుకలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ విసి హాల్ నందు జిల్లా అధికారులతో గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ ముఖ్యఅతిథి సందేశానికి శాఖల అభివృద్ధి కార్యక్రమాల నివేదికలను పంపించాలని అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. వివిధ శాఖల అభివృద్ధి తెలిపే విధంగా శకటాలు, స్టాల్స్ ఏర్పాటు చేయాలని, జిల్లా స్థాయి కార్యక్రమం ప్రారంభానికి ముందే మండల, గ్రామస్థాయిలో కార్యక్రమాన్ని ముగించుకొని జిల్లా స్థాయి కార్యక్రమానికి హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ, అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, సిపిఓ కిషన్ నాయక్, డిఈఓ అశోక్, డిపిఓ యాదగిరి, ఇన్చార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, జిల్లా అధికారులు అందరూ పాల్గొన్నారు.

# ఐద్వా జాతీయ మహాసభల సందర్భంగా ఈనెల 25 న హైదరాబాద్ లో బహిరంగ సభ   ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపు



**భువనగిరి, జనవరి 19(జనంసాక్షి)**
ఈనెల 25 నుండి 28 వరకు హైదరాబాద్ నగరంలో జరుగనున్న అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14వ జాతీయ మహాసభల సందర్భంగా 25వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభలో మహిళలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి పిలుపునిచ్చారు. సోమవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా ఈనెల 25న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ మహిళలతో కలిసి “ పోస్టర్ “ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నాగమణి పాల్గొని మాట్లాడుతూ బిజెపి మనువాద పాలనలో రోజురోజుకు మహిళలపై దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగుతున్నాయని అన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులకు మద్యం, అశ్లీలత వంటి సామాజిక మాధ్యమాలే కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వాలు వీటిని నిరోధించడంలో విఫలమయ్యాయని ఇప్పటికైనా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఐద్వా పోరాటాల ఫలితంగా మహిళలకు అనేక చట్టాలు, హక్కులు లభించాయని తెలిపారు. అయినప్పటికీ నేరాలు తగ్గకపోవడం తీవ్రమైన ఆందోళనకర విషయని వ్యాఖ్యానించారు. గృహ హింస చట్టం, ఆస్తి హక్కు చట్టం, మహిళలకు రిజర్వేషన్లు ఇవన్నీ ఐద్వా ఉద్యమాల ఫలితమేనని తెలిపారు. కానీ కేంద్రంలోని బిజెపి నేటికీ 33% మహిళా రిజర్వేషన్ చట్టం అమలులో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా చట్టసభలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల అభ్యున్నతి కోసం భవిష్యత్ ఉద్యమాల కోసం నిర్వహిస్తున్న జాతీయ మహాసభల సందర్భంగా 25న జరుగనున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని నాగమణి కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకురాలు బొల్లేపల్లి లీల, ఎదునూరి కళ్యాణి, నోముల జ్యోతి, ఆకుల హేమలత, యండి. నజీమా, బొల్లేపల్లి శ్రీలత, నారగోని సంజన, దేవరపల్లి లక్ష్మి, వంజరి వనజ , కొత్తపల్లి అనిత , గోగు నాగలక్ష్మి , నారగోని తులసమ్మ , కడమంచి లక్ష్మి , మానుపాటి సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గవర్నర్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
త్వరలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ హుజూర్ నగర్ ముగ్దమ్ నగర్ లో 126 కోట్ల రూపాయలతో 100 ఎకరాలలో నిర్మించనున్న అగ్రికల్చర్ కాలేజీకి, కోదాడలో నవోదయ స్కూల్ కు శంకుస్థాపన సందర్భంగా, మట్టపల్లి దేవాలయం సందర్శన సందర్భంగా జిల్లా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్ నందు ఎస్పీ కె.నర్సింహతో కలిసి గవర్నర్ పర్యటన ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో గవర్నర్ పర్యటన జిల్లాలో ఉన్నందున అధికారులు తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. హెలిపాడ్, త్రాగునీరు, శానిటేషన్, దేవాలయం అలంకరణ, ప్రోటోకాల్ విధులు, స్టాల్స్ ఏర్పాటు,ఆహ్వాన పత్రికలు, సౌండ్ సిస్టం,అధికారులకు సిబ్బందికి పాసులు, శిలాఫలకాలు మొదలగు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులందరూ సమిష్టి కృషితో పనిచేసి గవర్నర్ పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ గవర్నర్ పర్యటన సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, వెహికల్ పాసులు, తమ శాఖకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు చేయబడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, డిపిఓ యాదగిరి, ఇన్చార్జ్ డిఆర్డిఏ పిడి శిరీష, జిల్లా వైద్యాధికారి పి.వెంకటరమణ, కోదాడ, హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్లు, మట్టపల్లి దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, ఈవో జ్యోతి జిల్లా అధికారులు, వెబ్ ఎక్స్ కాన్ఫరెన్స్ ద్వారా కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, హుజూర్ నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు,తాసిల్దారులు కవిత,మంగా, ఆర్ అండ్ బి డిఈ సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.




## రాజకీయాలకు అతీతంగా
# సంఘాన్ని బలోపేతం చేయాలి

○జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం
○విద్యా నిధికి రూ.లక్ష చెక్కు అందజేసిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట(జనంసాక్షి):**
రెడ్డిలంతా ఐక్యంగా ఉండి రాజకీయాలకతీతంగా రెడ్డి సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సంధ్యాల దయాకర్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని సీతారామ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంతో పాటు సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సేవ చేసే గుణం రెడ్డిలదని అన్నారు.రెడ్డి కులస్తులలో అనేక మంది డాక్టర్లు, లాయర్లు ఉన్నారని వారంతా ప్రతి రోజు ఓ గంట పాటు తమ వర్గానికి ఉచిత సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు.రెడ్డిలకునాయకత్వం, త్యాగగుణం,లీడర్ షిప్ అనేది తయారు చేసుకుంటే తప్ప ఎవరో ఇస్తే వచ్చింది కాదన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెడ్డి సంక్షేమ భవన్ ఏర్పాటుకు నూతన కార్యవర్గం కృషి చేయాలని, అందుకు కావాల్సిన పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి పేద విద్యార్థుల చదువు కోసం విద్యానిధికి లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కొండపల్లి వెంకట్ రెడ్డి , ప్రధాన కార్యదర్శిగా చిలుముల సునీల్ రెడ్డి, కోశాధికారిగా మద్ది సైదిరెడ్డి, ఉపాధ్యక్షులుగా తుమ్మ రాంచంద్రారెడ్డి, కొండేటి విజయ్ పాల్ రె డ్డి, కాసర్ల చంద్రారెడ్డి, దండ అరవింద్ రెడ్డి, సహాయ కార్యదర్శులుగా గంగ లింగారెడ్డి, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, కంచర్ల శ్రీధర్ రెడ్డి, చిలుముల సైదిరెడ్డి, కో-ఆర్డినేటర్లుగా దండ వెంకటరెడ్డి, కొంతం వెంకట్రామిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా వెన్న వెంకట్ రెడ్డి, గుత్త సోమిరెడ్డి, గవ్వ కేశవరెడ్డి, మంగళంపల్లి వీరారెడ్డి, వెన్న లింగారెడ్డి, పగడాల ఉపేందర్ రెడ్డి, గుత్తికొండ రమేష్ రెడ్డి, సామ వెంకటరెడ్డి, ముదిరెడ్డి వెంకటరెడ్డి, చింతరెడ్డి పాపిరెడ్డి, ఏలేటి ప్రవీణ్ రెడ్డి, సూరం అనిల్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో మధుసూదన్ రెడ్డి, గోదాల రంగారెడ్డి, నూకల సుదర్శన్ రెడ్డి, వెంకటరెడ్డి, ఇరిగి కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డా నర్సయ్య నేటి యువతకు ఆదర్శం



**చిలుకూరు,సోమవారం 19(జనంసాక్షి):**
మండల కేంద్రంలోని డివిఎన్ భవన్ సిపిఐ కార్యాలయంలో సిపిఐ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ దొడ్డ నరసయ్య 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డ నరసయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 1939లో జరిగిన 7వ ఆంధ్ర మహాసభకు హాజరై, అక్కడి నాయకుల ప్రసంగాలు విని తానుకూడా పోరాటంలో పాల్గొనాలనుకున్నాడు. ఆంధ్ర మహాసభ పిలుపు మేరకు 1941లో రావి నారాయణ రెడ్డి అధ్యక్షతన చిలుకూరులో జరిగిన ఆంధ్ర మహాసభ కార్యక్రమంలో వాలంటీర్గా పనిచేసిన నర్సయ్య సామ్యవాద సిద్ధాంతానికి ప్రభావితుడై కమ్యూనిస్టు ఉద్యమంలోకి వెళ్ళాడు. 1942లో పార్టీ సభ్యత్వం పొందాడు. నిజాం వ్యతిరేక ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్నాడు. రజాకార్ల దౌర్జన్యంలో నిలువనీడకు కూడా దూరమై, జైలు నిర్బంధాలను కూడా ఎదుర్కొన్నాడు. భూస్వాముల గుండాలు కౌలు పేరుతో చేస్తున్న దోపిడీకి వ్యతిరేకంగా నర్సయ్య పోరాటం సాగించాడు. తన దళంతో కలిసి నైజాం సైన్యాన్ని ఎదురించి అనేక గ్రామాల ప్రజలను రక్షించాడు. ఉద్యమకారులకు ఆయుధాలను సేకరించి ఇచ్చేవాడు. వివిధ గ్రామాల్లోని జమిందార్లను తరిమికొట్టి వారి భూములను స్వాధీనం చేసుకోవడంలో కీలకపాత్ర పోషించాడు.

**రాజకీయ జీవితం...**
1957లో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో పీపుల్స్ డెమొక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) పార్టీ తరపున హుజూర్నగర్ శాసనసభ నియోజకవర్గం నుండి పోటీచేసి ఒక్క రూపాయి పంచకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.భాస్కర్ రావుపై 5,887 ఓట్ల మెజారిటీతో గెలుపొందాడు. ఎమ్మెల్యేగా తనకు వచ్చే జీతాన్ని కమ్యూనిస్టు పార్టీకి ఇచ్చి, పార్టీ ఇచ్చే 250 రూపాయల గౌరవ వేతనాన్ని తీసుకునేవాడు. సెక్యూరిటీ గార్డులు, గన్మెన్ల లాంటి హంగు, ఆర్భాటాలేవీ లేకుండా బస్సులోనే ప్రయాణించేవాడు.

**మన గ్రామ అభివృద్ధిలో కూడా తన పాత్రను విస్మరించలేనిది.**
చిలుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి బాపూజీ గ్రంథాలయం అభివృద్ధిలో వారు ప్రముఖ పాత్ర పోషించారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే చిలుకూరు బాపూజీ శాఖ గ్రంథాలయ రజతోత్సవాలకు వివిధ రంగాలలో ప్రముఖులైన వ్యక్తులను పిలిపించి ఉమ్మడి రాష్ట్రంలో మన గ్రంథాలయానికి పేరు ప్రఖ్యాతలు రావడానికి విశేషమైన కృషి చేశారని అన్నారు. నేడు పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై నేటి కమ్యూనిస్టు యువతరం దొడ్డ నర్సయ్య గారి స్పూర్తితో సమరశీల పోరాటాలు నిర్వహించి పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అదే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి షేక్ సాహెబ్ అలీ, దొడ్డ రమేష్, చిలువేరు ఆంజనేయులు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పిల్లుట్ల కనకయ్య, కస్తూరి సైదులు, కట్టెకోల నాగేశ్వర్ రావు, వడ్డేపల్లి కోటేష్, పోలేబోయిన గంగాధర్, కస్తూరి సత్యం, దొడ్డ నాగేశ్వరరావు, కొదారు శ్రీను, పిల్లుట్ల కృష్ణయ్య, కట్టెకోల చంద్రయ్య, అనంతుల రాము,కదారు మధు, మల్లెపంగు సూరిబాబు, జాన్ పాషా, కొండలు, దొంతగాని వీరస్వామి, సైదులు, ముత్యాలు , తదితరులు పాల్గొన్నారు.

# ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు

**○మాధవరం లో బీఆర్ఎస్ వార్డు మెంబర్ గడ్డివాము దగ్ధం ○పరిశీలించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





**కోదాడ, జనవరి19( జనంసాక్షి):**
మునగాల మండలం మాధవరం గ్రామంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో మూడవ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా మున్నా లింగయ్య పోటీ చేసి ఘన విజయం సాధించడంతో పాటు, గ్రామ సర్పంచ్ స్థానం కూడా బీఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది. ఇటీవల లింగయ్య తమ పశువుల కోసం సేకరించుకున్న గడ్డివామును ప్రత్యర్థులు రెండు రోజుల క్రితం పెట్రోల్ పోసి దగ్ధం చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన దగ్ధమైన గడ్డివామును సోమవారం కోదాడమాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పరిశీలించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నియోజకవర్గనీలోని మెజార్టీ స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపొందడంతో జీర్ణించుకోలేని ప్రత్యర్థులు అప్పటి నుంచి గ్రామాలలో పలు రకాల కవ్వింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ దిమ్మలు పగుల కొట్టడం, కార్యకర్తలపై వ్యక్తిగత దాడులు చేయడం, కార్యకర్తలకు ఆస్తి నష్టం చేయడం వంటి అనేకంగా జరుగుతున్నాయని ఇదంతా స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రోత్సాహంతోనే అయితున్నాయని దీనికి పోలీసులు వత్తాసు పలుకుతున్నారని అన్నారు. ఈ ఘటనలలో ఇప్పటివరకు స్థానిక పోలీసులు నిందితులను గుర్తించకపోవడం తీవ్ర అనుమానాలకు తావిస్తోందన్నారు. పోలీసులు తమ విచారణలో జాప్యం చేయడం చూస్తుంటే, అధికార పార్టీ నాయకులకు స్థానిక పోలీసులు ఎలా వత్తాసు పలుకుతున్నారో స్పష్టంగా అర్థమవుతోందని విమర్శించారు. నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అరాచకాలను ప్రోత్స హిస్తూ పోలీసులకు అండగా నిలుస్తున్నా రని, అందువల్లే ఇటువంటి దాడులు పెరిగిపో తున్నాయని ఆరోపించారు. నిందితు లను గుర్తించి నప్పటికీ పోలీసులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి, గడ్డివాము దగ్ధానికి కారణమైన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్**

**కొండమల్లేపల్లి, జనవరి 19 (జనంసాక్షి):**
ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పందుల వెంకటయ్య గౌడ్ రైతులకు సూచించారు సోమవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని చిన్న అడిశర్లపల్లి గ్రామంలో పశుగణాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని దూడలకు నట్టల నివారణ మందులను మండల పశు వైద్యాధికారి గంధం నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది గోపాలమిత్ర భూతరాజు సైదులు, వెంకటయ్య, పద్మ, గ్రామ ఉపసర్పంచ్ గడ్డం గిరి, వార్డ్ సభ్యులు భూతరాజు లక్ష్మయ్య, రైతులు గుండాల అయోధ్య, గోవర్ధన్, రమేష్, యాదయ్య, మల్లయ్య, లింగయ్య, శ్రీనయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి



**సూర్యాపేట(జనంసాక్షి) :**
తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు కుప్పిరెడ్డి గూడెంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పందిరి మల్లేష్ గౌడ్ మనుమడు విశ్రుద్ రాద్ నందన్ పుట్టినరోజు సందర్భంగా కుప్పిరెడ్డి గూడెంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఒత్తిడి లేని నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందన్నారు. పాఠశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి, నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పందిరి మల్లేష్ పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండు మైసమ్మ దేవస్థానం కమిటీ చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, నాయకులు పంతంగి దశరథ, చింత వెంకన్న, కనుకు వెంకన్న, వెంకటరెడ్డి, శేఖర్ రెడ్డి,ఆదిమల్ల కృష్ణ, బాలయ్య, నరేష్, కృష్ణ, ఉపేందర్ రెడ్డి,ఉప్పమ్మ, ధనమ్మ, తిరుపమ్మ, సుహాసిని, శివాని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా ఆరోగ్య వికాస్ సేవలుఅభినందనీయం

**మునగాల, జనవరి 19 (జనం సాక్షి):**
మునగాల మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో. శ్రీశ్రీశ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో కోదాడ మహిళా వికాస్ ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు ఆరోగ్య సమస్యలు గర్భాశయ మరియు రొమ్ము పరీక్షలను నిర్వహించారు. నరసింహపురం, ఆకు పాముల, కోదండ రామాపురం. రామాపురం ( కె ) సర్పంచులు. వేమూరి సత్యనారాయణ, విలాస కవివసుంధర రమేష్ రాజు, బొబ్బిలి లావణ్య వెంకటరెడ్డి, వేమూరి సతీష్ లతో పాటు వికాస తరంగిణి కార్యకర్తలతో కలిసి మహిళ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి ఆశీస్సులతో వికాస తరంగిణి కోదాడ శాఖ అనుబంధ మహిళా ఆరోగ్య వికాస్ ద్వారా మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించడంవారికి తగు సూచనలు, సలహాలు ఇచ్చి వారికి అవసరమైన మందులు ఇవ్వడం ఎంతో అభినందనీయమని కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం ఆర్థికంగా బలపడుతుందని వారు బాగుంటేనే గ్రామం, రాష్ట్రం ,దేశం బాగుంటాయని ప్రతి మహిళ ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముందస్తుగా ఇలాంటి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అండగా నిలవడంఎంతో సంతోషమని. అన్నారు ఈ కార్యక్రమంలో సుమారుగా 150 మందికి పైగా మహిళలువైద్య పరీక్షలు చేయించుకొని అవసరమైన మందులను ఉచితంగా పొందారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి రెడ్డబోయిన ప్రశాంత్ పాలకవర్గ సభ్యులు పంచాయతీ కార్యదర్శి, వెంకటేశ్వర్లువికాస తరంగిణి చీఫ్ కోఆర్డినేటర్. కోదాటి గురవయ్య డాక్టర్లు మాధవి రసజ్ఞ రెడ్డి మహిళ కార్యకర్త గుండా లక్ష్మి నాగమణి సుశీల, పుష్పావతి, కోటేశ్వరరావు ,చంద్రయ్య ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై శేషాచార్యులు, పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు యువకులు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలి

**ఎస్సై కస్తాల గోపికృష్ణ**

**పెన్ పహాడ్, జనవరి 19(జనంసాక్షి) :**
రోడ్డు భద్రత నిబంధనలను పాటించి ప్రమాదాలను నివారించాలి. అని ఎస్సై కాస్తాల గోపికృష్ణ అన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా సోమవారం మండల కేంద్రంలోనీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో రోడ్డు భద్రత గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను ప్రతి ఏట నిర్వహించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు, హెలిమెంట్ తప్పకుండా ధరించాలని, అదేవిధంగా ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ మాట్లాడుతూ, డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ వి. కళావతి, సునీత, భాగ్యలక్ష్మి, శ్రీలత, జానకి, మణెమ్మ, షాహిన్, పోలీస్ సిబ్బంది రమేష్, వంశీ, రవీందర్ రెడ్డి, బోసు, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

**సూర్యాపేట(జనంసాక్షి) :**
క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. జనవరి 26 గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం జిల్లా కేంద్రంలో ఆ సంఘ సూర్యాపేట మండల యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆటల పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. సంఘ సభ్యులు అందరూ ఈ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్షులు బొల్లు రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి దండ శ్యామ్ సుందర్ రెడ్డి, కోశాధికారి ఎస్ఏ హమీద్ ఖాన్, మఠంపల్లి మండల అధ్యక్షులు కోటయ్య,



సూర్యాపేట మండల యూనిట్ అధ్యక్షులు సుదగాని నాగేశ్వరరావు, కార్యదర్శి శనగల యాదగిరి, జ్ఞాన సుందర్, వివిధ మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలి

## ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి



**ఖమ్మం రూరల్, జనవరి 19 (జనంసాక్షి):** రోడ్డు భద్రత అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు ప్రమాదాలు నియంత్రణలో ఉంటాయని ఖమ్మం రూరల్ ఏసీపి తిరుపతిరెడ్డి తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా జరుగుతున్న ప్రాణనష్టాన్ని తగ్గించి, ప్రతి ప్రయాణికుడు సురక్షితంగా గమ్యానికి చేరాలనే ఉద్దేశంతో తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన'అరైవ్ అలైవ్' అనే ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా సోమవారం ఖమ్మం రూరల్ మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ దృష్టి ప్రస్తుతం జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, హెల్మెట్, సీటుబెల్ట్ వాడకంలో అలసత్వం వంటి కారణాలే ప్రమాదాలకు ప్రధాన కారణాలన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు శిక్షలతో పాటు అవగాహన అత్యంత అవసరమని భావించి 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. పది రోజుల ప్రణాళికతో కార్యాచరణ ఈ అవగాహన కార్యక్రమాన్ని ఒకటి రెండు రోజులకు పరిమితం చేయకుండా, పది రోజులపాటు నిరంతరంగా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించామని వివరించారు. గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్ ప్రాంతాలు, దేవాలయాలు, ప్రార్థనా మందిరాలు, ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. విద్యార్థులు, యువతే మార్పుకు నాంది రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం వస్తే సమాజం మొత్తం మారుతుందన్న నమ్మకంతో విద్యార్థులు, యువకులపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పాఠశాల, కళాశాల విద్యార్థులతో సమావేశాలు నిర్వహిస్తూ, రోడ్డు భద్రత నిబంధనలు, బాధ్యతాయుతమైన డ్రైవింగ్ ప్రాముఖ్యతను వివరించామని చెప్పారు. భవిష్యత్తులో వాహనాలు నడిపే వారే ఈ యువత కావడంతో, ఇప్పుడే అవగాహన కల్పించడం ఎంతో అవసరమని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసకుంటూనే, అవగాహన ద్వారా మార్పు తీసుకు రావాలని పోలీస్ శాఖ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపి పట్టుబడితే జైలు శిక్ష, జరిమానాలు తప్పవని, ప్రాణాలకు విలువ కట్టలేమని ప్రజలు గ్రహించాలని ఆయన అన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులతో, గాయపడిన బాధితులతో నేరుగా మాట్లాడుతున్నామని తెలిపారు. వారి అనుభవాలు, బాధలు వింటే ఎవరి హృదయమైనా కదిలిపోతుందని, ఇది ప్రజల్లో ఆలోచన మార్పుకు దోహదపడుతుందని చెప్పారు. ఈ ప్రత్యక్ష సంభాషణల ద్వారా ప్రజల్లో బాధ్యత భావం పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల భాగస్వామ్యంతోనే విజయం ఈ కార్యక్రమంలో పోలీసులు మాత్రమే కాకుండా మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, డ్రైవర్లు, రైతులు, వ్యాపారులు, మత పెద్దలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములుగా ఉండాలని కోరారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజు, పలువురు ఎస్సైలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రేపు మధిరలో షుగర్ వ్యాధిపై

# ఉచిత వైద్య శిబిరం

### ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
### అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని

**మధిర, జనవరి 19 (జనంసాక్షి):** యూకే ఇండియా డయాబెటిక్ ఫుట్ పౌండేషన్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9 గంటలకు దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో షుగర్ వ్యాధిగ్రస్తులకు మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, నిర్వాహకులు సినీ నటుడు కృష్ణంరాజు కుమార్తె ప్రసీద తెలిపారు. సోమవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ యువనేత మల్లు సూర్య విక్రమాదిత్య తో కలిపి వారు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలోనే ప్రముఖ షుగర్ సర్జన్ డాక్టర్ ఖ్యాతిగాంచిన డాక్టర్ వేణు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి అపోలో ఆస్పత్రికి చెందిన 10 మంది డాక్టర్లు, ఖమ్మం నుండి మరో 20 మంది డాక్టర్లు హాజరు కానున్నారని వారు తెలిపారు. షుగర్ వ్యాధి నిర్ధారణ అనంతరం అవసరమైన ఉచితంగా ఆపరేషన్ చేయటం జరుగుతుందని వారు తెలిపారు.

## రైతులకు సరిపడా యూరియా

# అందుబాటులో ఉంది

### మండల వ్యవసాయ అధికారి జానకి రాములు



**కొండమల్లేపల్లి, జనవరి 19 (జనంసాక్షి):** రైతులకు అవసరమైనంత యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని మండల వ్యవసాయ అధికారి జానకి రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండమల్లేపల్లి మన గ్రోమోర్ సెంటర్ ప్రాథమిక రైతు సహకార సేవ కేంద్రం నందు ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందన్నారు. యూరియా కావలసిన రైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ద్వారా సులభంగా బుకింగ్ చేసుకొని యూరియా పొందవచ్చని తెలిపారు. రైతులు ఎవరైతే ఇంకను ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని వారు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తి చేసుకోగలరని సూచించారు. వ్యవసాయ యాంత్రికరణ ద్వారా రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందని కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ దిమ్మెలు కూల్చాలన్న

# సిఎం వ్యాఖ్యలు సరైంది కాదు

### బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షులు ముడిగ శేఖర్ యాదవ్



**కొండమల్లేపల్లి, జనవరి 19 (జనంసాక్షి):** తెలంగాణలో బిఆర్ఎస్ దిమ్మెలు కూల్చాలన్న సీఎం రేవంత్ రెడ్డి అనుచిత వాఖ్యలు సీఎం స్థాయికి తగదని బిఆర్ఎస్ కొండమల్లేపల్లి పట్టణ యూత్ ప్రెసిడెంట్ ముడిగ శేఖర్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్టంలో బిఆర్ఎస్ గద్దెలను కులగొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడటం ప్రజాస్వామ్యంలో సరైన విధానం కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిఆర్ఎస్ దిమ్మెలను కూలగొట్టగలరేమో గాని ప్రజల గుండెల్లో ఉన్న గులాబీ జేండాను చెరుపలేరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలు విసుగు చెందుతున్నారని ప్రజలకు ఇచ్చిన అన్ని మాయమాటల హామీలు నెరవేర్చడం చేతగాక బిఆర్ఎస్ పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై గ్రామాల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు తెగించి కేసీఆర్ రాష్ట్రాన్ని సాధిస్తే పరిపాలన చేయడం చేతగాక బిఆర్ఎస్ పై విమర్శలు చేయడం చేతగానితనం అన్నారు. కాంగ్రెస్ పాలనలో అవినీతి రాజ్యమేలుతోందని తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అందిన కాడికి దోచుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న పనులు అన్ని అక్రమాలేనని కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని రాబోయే అన్ని ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు.

## సీఎం కప్ 2025 కు క్రీడాకారులు

# రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

గ్రామస్థాయి సీఎం కప్ 2025 అన్ని క్రీడలకు దేవరకొండ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోనీ క్రీడాకారులు సీఎం కప్ 2025 రిజిస్ట్రేషన్ చేసుకోవాలని స్థానిక ఎంపీడీవో డానియల్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో క్రీడల నిర్వహణపై సమిక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 21న అన్ని గ్రామస్థాయిలలో సీఎం కప్ 2025 అన్ని క్రీడలు ఆయా క్లస్టర్ల వారీగా నిర్వహించడం జరుగుతుందనీ తెలిపారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు రామ్ సింగ్, మండలంలోని పీడీలు, పిఈటీ లు పాల్గొన్నారు.

జనంసాక్షి , దేవరకొండ

# మహిళాల స్వాయం ఉపాధికి -ఇందిరా మహిళా శక్తి



**దేవరకొండ, జనవరి 19(జనంసాక్షి)** ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించవచ్చని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మున్సిపల్ కమిషనర్ సుదర్శన్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా పొదుపు సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 286 సంఘాలకు 95 లక్షల 50 వేల 842 రూపాయల విలువగల చెక్కులను చెక్కులను పంపిణీ చేశారు.మహిళల ఆర్థిక ప్రగతి కోసం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,మునిసిపల్ ఏఈ రాజు , టీఎంసీ జగమంతు, టి.ఎల్.ఎఫ్. అధ్యక్షురాలు జాగృతి, ఆర్పీలు,ఓబి సభ్యులు, పొదుపు సంఘాల మహిళలు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# లేబర్ కోడ్ ల రద్దు కోసం, మోడీ ప్రభుత్వ విధానాలపై ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మె ను జయప్రదం చేయండి

## సీఐటీయూ జాతీయ నాయకుడు ఎస్ వీరయ్య పిలుపు





**భువనగిరి, జనవరి 19 (జనంసాక్షి)**
కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్ లను రద్దుచేయాలని, వి బి జి రామ్ జి చట్టాన్ని, విద్యుత్తు సవరణ చట్టాన్ని,విత్తన బిల్లును వెంటనే విరమించుకోవాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) జాతీయ నాయకులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ వీరయ్య కార్మికులకు పిలుపునిచ్చారు.సోమవారం రోజున కార్మిక,కర్షక ఐక్యత దినోత్సవం సందర్భంగా సీఐటీయూ, రైతు, వ్యకాస వర్గ సంఘాల అధ్వర్యంలో స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య గారు మాట్లాడుతూ మోడీ పుట్టక ముందు నుండే దేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 చట్టాలను నేడు మోడీ రద్దుచేసి కార్మికుల ఎనిమిది గంటలను పన్నెండు గంటలకు పెంచుతూ కార్పొరేట్ లకు ఉపయోగపడే అనేక విధానాలను పొందపర్చి కార్మికుల హక్కులను కాల రాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మోడీ అధికారంలోకి వచ్చిన నుండి నేటికి 16 లక్షల కోట్లు మాఫీ చేశారని కార్పొరేట్ ల భజన పరుడు మోడీ అనీ విమర్శించారు. జాతీయ గ్రామీణ ఉపాధికి గతంలో కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయించేదని నేడు దాన్ని 60% నికి కుదించి రాష్ట్రాల పైన 40% భారం వేసి ఉపాధి పథకం ఎత్తివేసి కుట్ర చేస్తుందని విమర్శించారు. గతంలో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి పథకానికి పేరు మార్చి బిబిజి రాంజీ అనే పేరు మార్చి పథకాన్ని ఎత్తివేసి పుట్ట చేస్తున్నారని ఇది దేశ ప్రజానీకానికి తీవ్ర నష్టమని తెలియజేశారు.విద్యుత్ సవరణ బిల్లు చేశారని దీని వల్ల నేడు 200 యూనిట్లు లోపు కరెంట్ సబ్సిడీ పొందుతున్న రైతులకు, పేదలకు నష్టం జరుగుతుందని కార్పొరేట్ యాజమాన్యాలకు రేటు తగ్గుతుందని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విత్తన సవరణ చట్టాన్ని తీసుకొచ్చి రాష్ట్రంలో పండిన పంటకు గిట్టుబాటు ధర రాకుండా దిగుమతికి ప్రాధాన్యత కల్పిస్తూ ఇక్కడ రైతులను దివాలా తీసే విధంగా చట్టం సవరణ చేశారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మికుల ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాపితంగా ఫిబ్రవరి 12 న జరిగే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు,కూలీలు,ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు గౌడ్ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పాండు, కోశాధికారి ఎండీ పాషా, జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ , నకిరేకంటి రాము, జిల్లా సహాయ కార్యదర్శులు తుర్కపల్లి సురేందర్,గొరిగే సోములు, పైళ్ల గణపతి రెడ్డి, పొట్ట యాదమ్మ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, గుంటో శ్రీనివాస్ చారి,తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణా రెడ్డి ,జిల్లా సహాయ కార్యదర్శి కందాడి సత్తి రెడ్డి,దోడ యాదిరెడ్డి, తుమ్మల నర్సి రెడ్డి, ర్యాకల శ్రీశైలం, పొట్ట శ్రీను,ఆకుల ధర్మయ్య, దేశెట్టి సత్య నారాయణలు పాల్గొనగా ఎన్ పి ఆర్ డి జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్,డి వై ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్,ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడ్య రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, జిల్లా నాయకులు బిక్షపతి, శ్రీమాన్,ప్రవీణ్ మద్దతు తెలియజేసి పాల్గొన్నారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలి

## అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్




**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ విబి జీ రాంజీ పేరుతో కొత్త బిల్లు తెచ్చిందని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ ఆరోపించారు. సోమవారం జిల్లా కేంద్రంలో సిఐటియు, రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాలు దేశ వ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు.అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పీఎం మోడీ సర్కార్ పాలన లో ప్రజా, రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ సమస్య లను పరిష్కరించాల్సింది పోయి కొత్త సమ స్యలను తీసుకువస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీ ణ ఉపాధి చట్టాన్ని రద్దు చేసి ఆ స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు 200 రోజుల పని దినాలు కల్పించాలని చాలా సంవత్స రాలుగా డిమాండ్ చేస్తున్నారని అన్నారు. 125 రోజుల పని నోటిఫైడ్ ఏరియాలకు మాత్రమే వర్తిస్తుందని బిల్లులో పేర్కొంద న్నారు.సిఐటియు జిల్లా ప్రధా న కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్ర మం లో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి, తెలంగాణ వ్యవసా య కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు ములకలపల్లి రాములు, మట్టి పెల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కొలిశెట్టి యాదగిరిరావు, కొప్పుల రజిత, దేవరం వెంకటరెడ్డి, మేరెడ్డి కృష్ణా రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు చెరుకు ఏకలక్ష్మి, ఎం.రాంబాబు, సేలం శ్రీను, ఎలక సోమయ్య గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జంపాల స్వరా జ్యం, పోసనబోయిన హుస్సేన్, సోమపంగ జానయ్య, రామకృష్ణారెడ్డి, ప్రజా సంఘాల నాయకులు మద్దెల జ్యోతి, వేల్పుల వెం కన్న, వల్లపుదాసు సాయికుమార్, పిండిగ నాగమణి, లక్ష్మి, చర్లపల్లి మల్లయ్య, దోస పాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పేదలకు సహాయం అందించడమే ఇ ఎల్ వి ఫౌండేషన్ లక్ష్యం : ఫౌండేషన్ డైరెక్టర్ ఇరగదిండ్ల అశోక్

## మల్లికార్జున నగర్ కాలనీలో బోరుబావి ఏర్పాటు

**చౌటుప్పల్, జనవరి 19(జనంసాక్షి)**
పేద ప్రజల అవసరాలను గుర్తించి వారికి సహాయం అందించడమే ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ లక్ష్యమని ఇఎల్వి ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ అన్నారు. మున్సిపాలిటీ పరిది లోని మల్లికార్జున నగర్ కాలనీలోని మందుల కుల సంక్షేమ సంఘం విన్నపం మేరకు ఫౌండేషన్ చైర్మన్ ఇ.ఎల్.వి. భాస్కర్ ఫౌండేషన్ ఆదేశానుసారం సోమవారం ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ పూజా కార్యక్రమాలు నిర్వహించి బోరు బావి పనులను ప్రారంభించారు. కాగా తక్షణమే స్పందించి బోరు వేయించి నీటి సమస్యను పరిష్కరించి నందుకు మందుల కుల సంక్షేమ సంఘం నాయకులు,స్థానిక ప్రజలు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిస్వార్థంగా సేవ చేస్తున్న ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ఫౌండేషన్ తరపున తమ వంతు అండగా ఉంటామన్నారు.

# క్రీడలు శారీరక మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి



**నూతనకల్ జనవరి 19( జనంసాక్షి)**
క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని మినీ స్టేడియంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సూర్యాపేట, నల్గొండ,మహబూబాబాద్ జిల్లాల స్థాయి క్రికెట్, క్యారమ్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో గెలుపు,ఓటములు సహజమని ఓటమి చెందిన జట్టు నిరాశ చెందకుండా గెలుపు కోసం మరొకసారి ప్రయత్నించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలలోని క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు జిల్లాస్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినంద నీయంమన్నారు. క్రీడలు నిర్వహించిన ఫ్రెండ్స్ యూత్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నాగం సరిత సుధీర్ రెడ్డి,భూరెడ్డి సంజీవరెడ్డి,కాటేపల్లి దేవకుమార్, నకరికంటి వెంకన్న,కటకం మధు, యూత్ సభ్యులు మాదిరెడ్డి విజయేందర్ రెడ్డి,క్రాంతి రెడ్డి, వివేక్ రెడ్డి,విగ్నేశ్వర్,ఉదయ్, ప్రవీణ్, కళ్యాణ్,మహేందర్ తదితరులున్నారు.

# తిరుమలగిరి సాగర్‌లో సీఎం కప్ మండల సమావేశం



**తిరుమలగిరి (సాగర్ ) జనవరి 19 ,(జనంసాక్షి) :**
సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సీఎం కప్ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయి క్రీడలకు సంబంధించి ఈ సమావేశం జరిగింది.సమావేశంలో ఎంపీడీఓ బిక్షంరాజు, ఏఓ కొనమంచిలి శ్రీనివాస్, మండల ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ (రిటైర్డ్ పీఈటీ), పసుపులేటి నర్సింహారావు పాల్గొన్నారు. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం గ్రామ స్థాయిలో నిర్వహించే క్రీడల విషయాలు చర్చించడం.అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఫుట్‌బాల్, కోకో, యోగ వంటి క్రీడల్లో పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 21వ తేదీలోపు ఆన్‌లైన్‌లో నమోదు చేయించు కోవాలని సూచించారు. పూర్తి వివరాలకు మండల ఫిజికల్ డైరెక్టర్ సత్యనారాయణ , (రిటైర్డ్ పీఈటీ) జ్వాలా నరసింహారావు ను సంప్రదించాలని కోరారు.
**ఫోన్: 9949451106, 6303232480.**

# తెలంగాణలో కాంగ్రెస్ సీఎం, టిడిపి సీఎంల మాట్లాడుతున్నారు..

## నియోజకవర్గ బిఆర్ఎస్ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి..



**నేరేడుచర్ల( జనంసాక్షి) :**
బిఆర్ఎస్ పార్టీని బొందపెట్టడం నీగురువు చంద్రబాబు వల్లే కాలేదు,నీవల్ల అవుతుందా, ఎప్పుడు ఊడిపోతుందో తెలియని పదవి నీది అంటూ సీఎం రేవంత్ రెడ్డి పై,నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి.విమర్శలు గుపించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన ఈ సందర్భంగా ఒంటెద్దు నరసింహారెడ్డి.. మాట్లాడుతూ. బిఆర్ఆర్ పార్టీ దిమ్మెలు కూలగొట్టే దమ్ము రేవంత్ రెడ్డి కి లేదని, కాంగ్రెస్ పార్టీ సీఎంలా కాకుండా టీడీపీ పార్టీ సీఎం లా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారాని విమర్శించారు. టిడిపి పార్టీని పొగుడుతూన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అందరూ,ముఖ్యంగా రాహుల్ గాంధీ స్పందించాలి..ఆనాడు ఎన్టీఆర్ కాంగ్రెస్ పార్టీపై వ్యతిరేకంగానే టిడిపి పార్టీని తేవడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డి ఆ పార్టీ ఎదగాలి అని చూస్తున్నారు.అంటే కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలి అని అర్థం.మహనీయుడు ఎన్టీఆర్ గారే చెప్పారు చంద్రబాబు డేంజర్ పొలిటిషన్ అని..ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి పదవి దక్కించుకున్నది చంద్రబాబునాయుడే..టిడిపి, బీజేపీ, కాంగ్రెస్ మూడు పార్టీలు కూడా తెలంగాణకు అన్యాయం చేస్తున్నాయి..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న, చంద్రబాబు, మోడీ, రేవంత్ రెడ్డి.నేడు వీళ్లే పాలకులయ్యారు ,అందుకే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వెనుకబడింది. మంత్రుల మధ్య వాటాలు కుదరక పంచాయతీ పెట్టుకుంటున్నారు..ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా, తప్పుడు కదరాలని ప్రజల్లోకి కొందరు తీసుకువెళ్తున్నారు. మహిళా ఐపీఎస్ అధికారుల పట్ల తప్పుడు కథనాలు మొదట ప్రచురించిన వారిని వదిలేసి, మరొకరి పై కేసులు పెట్టడం సరైన పద్ధతి కూడా కాదు.సిపిఐ సభలో రేవంత్ రెడ్డి మాట్లాడిన మాటలు చూస్తే సిపిఐ నాయకులే నవ్వుకుంటున్నారు.ఎంతో గొప్ప చరిత్ర కలిగిన కామ్రేడ్లు ఇలాంటి చిత్రమైన నాయకుల్ని సభలకు పిలవడం విచిత్రంగా ఉందని అన్నారు.స్థానిక మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డికి నీటిపై సరైన అవగాహన లేదు.న్యాయబద్ధంగా రావలసిన నీటిపై పోరాటం, చేయలేకపోతున్నారు. మున్సిపాలిటీ ఎలక్షన్లో, గ్రామపంచాయతీ ఎలక్షన్ లాగానే బిఆర్ఎస్ పార్టీ ప్రభంజనం సృష్టించబోతోంది.. ప్రజల్లో అధికార కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత మొదలైంది. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై కాంగ్రెస్,చిత్తశుద్ధి లేదు. గతంలో జరిగిన అభివృద్ధిని చూపిచ్చుకుంటూ రోజులు గడుపుతున్నారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు , కేఎల్ఎన్ రెడ్డి, మాజీ డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ చందమల్ల జయ బాబు,పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు, మాజీ మార్కెట్ ఛైర్మన్ నాగండ్ల శ్రీధర్, ఇంజమూరి రాములు,మాజీ ఎంపీపీ చెన్న బోయిన సైదులు, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ గుర్రం మార్కండేయ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇనుపాల,పిచ్చిరెడ్డి , సొరసాని వెంకన్న,పోకపత్తిని శేఖర్, వింజమూరు శ్రీను, జెట్టి వెంకన్న, షేక్ హుస్సేన్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక సేవలకు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ అండగా ఉంటుంది

## ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్

## భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

**చౌటుప్పల్ జనవరి 19(జనంసాక్షి)**



ఆధ్యాత్మిక కార్యకలాపాలకు ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఎప్పుడూ అండగా ఉంటుందని ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ డైరెక్టర్ ఇరుగదిండ్ల అశోక్ అన్నారు.పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన మోక్ష లింగేశ్వర స్వామి శివాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అడగగానే షెడ్డు నిర్మించేందుకు ముందుకు వచ్చిన ఇ ఎల్ వి ఫౌండేషన్ ను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,ఇ ఎల్ వి ఫౌండేషన్ కేవలం ఆధ్యాత్మిక రంగంలోనే కాకుండా, విద్యా, వైద్య, ఉపాధి రంగాల్లో కూడా పేదలకు అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని కోరారు. దైవ కార్యాల్లో భాగస్వాములు కావడం వల్ల లభించే తృప్తి మరెక్కడా దొరకదన్నారు.

## సిఎస్ఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జనవరి 2026 లో నిర్వహించే బోర్డు పరీక్షకై సిబ్బంది, విద్యార్థుల ఆధ్వర్యంలో సమావేశం

**భువనగిరి, జనవరి 19(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా సిఎస్ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డ్ తెలంగాణ జనవరి 2026 లో నిర్వహించే బోర్డు పరీక్షకై సిబ్బంది మరియు విద్యార్థుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ కే. కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, జనవరి 2026 నెలలో జనవరి 21వ రోజు మొదటి సంవత్సర విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామ్ ఉంటుందని జనవరి 22వ రోజున రెండవ సంవత్సరం విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఎగ్జామ్ ఉంటుందని జనవరి 23వ రోజు ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ ఎగ్జామ్ ఉంటుంది కాని ఇది బ్యాక్ లగ్ విద్యార్థులకు మాత్రమే అలాగే జనవరి 24వ తేదీన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర విద్యార్థులకు పర్యావరణ విద్య పరీక్ష ఉంటుందని, ఈ పరీక్షలన్నీ కూడా విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా హాజరుకావాలని ఈ ఎగ్జామ్స్ అన్ని కూడా తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ఆధ్వర్యంలో నిర్వహించే పరీక్షలని కావున కళాశాల విద్యార్థులు తప్పకుండా సమయపాలన పాటిస్తూ హాజరుకావాలని పేర్కొన్నారు. అదేవిధంగా జనవరి 23వ తేదీన రోజు కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ఉంటుందని కమిషనర్ విద్యార్థుల తల్లిదండ్రులతో లైవ్ లో మాట్లాడుతారని కావున విద్యార్థులు తమ తల్లిదండ్రులను జనవరి 23వ తేదీన శుక్రవారం రోజు కళాశాలకు తీసుకురావాలని ఇది చాలా ముఖ్య విషయం అని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని పేర్కొన్నారు.

# గాదరి కిషోర్ ను కలిసిన అలుగునూర్ సర్పంచ్

**నూతనకల్ జనవరి 19 ( జనంసాక్షి)**
మండల పరిధిలోని అలుగునూరు గ్రామ సర్పంచిగా నూతనంగా ఎన్నికైన కాస నరేందర్ యాదవ్, సోమవారం మాజీ ఎమ్మెల్యే గాదర్ కిషోర్ కుమారును నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిషోర్ అలుగునూరు గ్రామ సర్పంచ్ ని మరియు పాలకవర్గాన్ని అభినందించారు అలుగునూరు లో బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించిన కార్యకర్తలకు గ్రామ ప్రజలకు ఆయన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, మండల ఉపాధ్యక్షుడు తిరుమల్ రావు, గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటుకాల ప్రసాద్, ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న, వార్డు మెంబర్లు కొండల్, వెంకటరత్నం, పోడేటి సతీష్, ఉపేంద్ర, బద్రి తదితరులు పాల్గొన్నారు.





# తిరుమలగిరి సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి లక్ష రూపాయల విరాళం

**తిరుమలగిరి ( సాగర్ ) జనవరి 19 ,(జనంసాక్షి ):**
తిరుమలగిరి సాగర్ గ్రామ యువత కోరిక మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి బుసిరెడ్డి ఫౌండేషన్ ఛైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు . ఈ సందర్భంగా గ్రామ యువతకు ఫౌండేషన్ సభ్యుడు తిరుమలగిరి సాగర్ మండల మాజీ వైస్ ఎంపీపీ యడవల్లి దిలీప్ రెడ్డి చెక్‌ను అప్పగించారు. తిరుమలగిరి సాగర్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల భవిష్యత్ తరాల అభివృద్ధికి కీలకమైనది. గ్రామ యువత ఈ పాఠశాల అభివృద్ధి కోసం విరాళాల సేకరణ చేస్తున్నారు. దీనికి స్పందించిన ఛైర్మన్ పాండురంగారెడ్డి లక్ష రూపాయల చెక్‌ను యువతకు అందజేశారు.ఈ కార్యక్రమంలో తిరుమలనాథ స్వామి గుడి మాజీ ఛైర్మన్ బుర్రి రామిరెడ్డి, పిట్టల కృష్ణ, పసుపులేటి నరసింహారావు, మహేశ్వరం రాంబాబు, షేక్ అక్రమ్, బీరాల రామకృష్ణారెడ్డి, వినయ్, చవ్వా నవీన్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, పసుపులేటి నితిన్, మురళి, ముస్తాఫా, వల్లభ, బ్రహ్మం, మల్లయ్య, నారాయణ, చాంద్ బాషా, నరేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ విరాళం పాఠశాల అభివృద్ధికి ఉపయోగపడుతుందని, ఇలాంటి సేవలకు ఛైర్మన్ పాండురంగారెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలి

**సూర్యాపేట(జనంసాక్షి) :**
సూర్యాపేట మున్సిపాలిటీ 22వ వార్డులో సోమవారం బిఆర్ఎస్ పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో కూడిన నూతన సంవత్సర క్యాలెండర్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. సూర్యాపేట జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డికే దక్కుతుందన్నారు.అభివృద్ధే లక్ష్యంగా పని చేసే బిఆర్ఎస్ పార్టీని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్య క్రమంలో నాయకులు మోత్కూరి సందీప్,గోనె అశోక్, తీరందాసు శ్రీనివాస్,పరెడ్డి ఉపేందర్, సొందు భాయ్, నరేష్, నవీన్, ఉదయ్, సతీష్, వార్డు ఇన్చార్జిలు బోయిల్లా రవి, సుదర్శన్, సతీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ బీఆర్ఎస్‌కు బిగ్ షాక్

**భూదాన్ పోచంపల్లి, జనవరి 19(జనం సాక్షి):**
మున్సిపల్ ఎన్నికల సమయం దగ్గరపడుతున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ లోని 12వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవరాయ కుమార్ భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో అధికార పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవరాయ కుమార్ చేరికతో పార్టీ మరింత బలపడిందన్నారు. అభివృద్ధి కోసం తమ వెంట నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్



రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మద్ది మధుసూదన్ రెడ్డి, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బిజిలి కుమార్, గంజి యుగంధర్, హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.